## విద్యార్థులకు సమయానికి భోజనం అందించకపోవడం దుర్మార్గం

**- విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి**

**- బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**

**తాండూరు, ఏప్రిల్ 8, ప్రభాతవార్త: :** వసతి గృహంలో విద్యార్థులకు సమయానికి భోజనం అందించకపోవడం దుర్మార్గమని బిసి సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ అన్నారు. విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం ఓ ప్రకటనలో మీడియాతో మాట్లాడుతూ.. బషీరాబాద్ మండలం బిసి బాలికల వసతి గృహంలో బాలికలు అరగంట ఆలస్యంగా లేచారని హాస్టల్ వార్డెన్ విద్యార్థులకు అల్పాహారం అందించకపోవడం దారుణమని అన్నారు. ఇలాంటి సంఘటన సహించేదిలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలీచాలని వసతులతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక తమ పిల్లలు ఉన్నత మైన చదువు చదవాలని తల్లిదండ్రులు విద్యార్థులను సంక్షేమ హాస్టల్లో చేర్పిస్తే వారికి సమయానికి భోజనం అందించకపోవడం దుర్మార్గమని అన్నారు. హాస్టల్ వార్డెన్ నిర్వాహకాన్ని జిల్లా కలెక్టర్‌తో పాటు బిసి కమిషనరేట్‌లో ఫిర్యాదు చేస్తామని రాజ్‌కుమార్ తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## ఘట్‌కేసర్‌లో నేడు సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**-మంత్రులు రాక..తగిన ఏర్పాట్లు పూర్తి**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ యంనంపేట్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఘట్‌కేసర్ గౌడ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం, కౌండిన్య యువజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇక్కడ నెలకొల్పిన పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు సంఘం అధ్యక్షులు మదనగిరి సురేశ్ గౌడ్, ప్రధానకార్యదర్శి అబ్బగోని బాలక్రిష్ణగౌడ్‌లు తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, శాసనసభ ఉపసబాపతి టి.పద్మారావులతో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని చెప్పారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, గౌడ సంఘాల నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహాప్రతిష్టాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

# తెలంగాణ ప్రజల మీద మోడీకి ప్రేమ ఉందా?

**- మంత్రి సబితా ఇంద్రారెడ్డి**
**- తెలంగాణ ప్రజలపై ప్రేమ ఉంటే మూడు పనులు చేయలాంటు మోడీకి సవాల్**
**- ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన సభ**
**- హాజరైన పార్టీ ఇంఛార్జీ ఎమ్మెల్సీ రమణ**



ఎమ్మెల్సీ రమణకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త) :** తెలంగాణ ప్రజలన్నా... రాష్ట్రమన్నా దేశ ప్రధాని నరేంద్రమోడీకి సవితి తల్లి ప్రేమ అని, ఆయనకు తెలంగాణ రాష్ట్రంపై నిజమైన ప్రేమ ఉంటే మూడు పనులు చేయమని సభా ముఖంగా అడుగుతున్నానని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సవాల్ విసిరారు. శనివారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని హైదరాబాద్‌లో ఉన్న ఫంక్షన్ హాల్‌లో స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, పార్టీ ఇంఛార్జీ ఎమ్మెల్సీ రమణలు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంపై నరేంద్రమోడీకి నిజమైన ప్రేమ లేదని ఆమె ఆరోపించారు. ఈ సభా ముఖంగా నరేంద్రమోడీని మూడు పనుల గురించి అడగదల్చుకున్నానని సవాల్ విసిరారు. రాష్ట్రం ఏర్పాటు కాగానే బీజేపీ పార్టీ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి ఐటీఐఆర్ ప్రాజెక్టు రద్దు చేశారని తెలంగాణ ప్రజలపై చిత్తశుద్ధి, ప్రేమ ఉంటే వెంటనే ఐటీఐఆర్‌ను ప్రారంభించాలని ఆమె కోరారు. అదేవిధంగా తెలంగాణలో లక్షలాది ఉద్యోగాలకు ఆస్కారం ఉన్న పార్మాసిటీకి అనుమతి ఇవ్వాలని అన్నారు. పాలమూరు - రంగారెడ్డి జిల్లాల ఎత్తిపోతల ప్రాజెక్టుకు దమ్ముంటే జాతీయ హోదా కల్పించాలని ఆమె ఈ సందర్భంగా సవాల్ విసిరారు. ఈ మూడు పనులను చేసి చూపిస్తే బీజేపీ పార్టీకి, నరేంద్రమోడీకి రాష్ట్రంపై ప్రేమ ఉంటుందని అన్నారు. రాష్ట్రంలో బీజేపీ పార్టీ దొడ్డి దారిన ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కుట్రలు చేస్తోందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో ముక్కుపచలారని విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసేవిధంగా టెన్త్ పేపర్ లీకేజీ చేశారని ఆమె తీవ్ర స్థాయిలో విమర్శించారు. రాజకీయాల్లో ఇలాంటి చర్యలు చేయడం సిగ్గుచేటని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయవద్దని ఆమె అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో హిందూ, ముస్లీం ఘర్షణలను సృష్టించి లబ్ది పొందాలని బీజేపీ చూస్తుందని ఆమె ఆరోపించారు. ప్రభుత్వాలను కూల్చడం కులమతాల ఘర్షణలు లేవనెత్తడం ఇదే బీజేపీ పార్టీ ఎజెండా అని ఆమె అన్నారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వలేని కేంద్ర ప్రభుత్వం చేతకాని ప్రభుత్వమన్నారు. పెట్రోలు, డీజిల్, గ్యాస్, నిత్యవసర సరుకుల రేట్లు పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారని కేంద్ర ప్రభుత్వ తీరును ఆమె తప్పుపట్టారు. అదేవిధంగా పార్టీ ఇంఛార్జీ ఎమ్మెల్సీ రమణ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం నిరంతరం తపన పడుతారని, నేడు రాష్ట్రంలో ప్రతి గడపకు కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు దేశం వైపు తెలంగాణ చూసేందని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల దేశం తెలంగాణ వైపు చూస్తుందని ఆయన అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో రాష్ట్రాన్ని దక్కించుకొని నేడు బంగారు తెలంగాణ వైపు అడుగులు వేస్తున్న కేసీఆర్ నాయకత్వాన్ని మూడో సారి కూడ నిలబెట్టాలని ఆయన ఆకాక్షించారు. దేశ చరిత్రలో ఒక ఉద్యమ నాయకుడు ముఖ్యమంత్రిగా ఎన్నుకోబడి రాష్ట్ర స్థాయి నుంచి దేశ స్థాయిలో పోరాటానికి శ్రీకారం చూడుతున్నారని కేసీఆర్‌ను ఆయన కొనియాడారు.

**ఎమ్మెల్యే అంజయ్యపై మంత్రి, ఎమ్మెల్సీల ప్రశంసలు...**

నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఎప్పుడు ముందుంటాడని మంత్రి సబితాఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ రమణలు ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను ప్రశంసించారు. అంజయ్యయాదవ్‌కు నియోజకవర్గమే ఇల్లు, ప్రజలే తన కుటుంబ మని వారు అన్నారు. మంత్రిగా ఉన్న నాకన్నా మీ ఎమ్మెల్యే నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కొట్టేశారని, ఆయన నిమిషం కూడ ఖాళీగా ఉండరని నిరంతనం ప్రజల కోసమే పనిచేస్తారని అన్నారు. ఎప్పుడు ఫోన్ చేసిన ఎదో గ్రామంలో అభివృద్ధి పనులు చేస్తునే ఉంటారని అన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేను ముచ్చటగా మూడో సారి భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. షాద్‌నగర్‌లో, రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరవేసి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడో సారి మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలని వారు కార్యకర్తలకు సూచించారు.

### పని గట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల భరతం పట్టాలి : ఎమ్మెల్యే

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్న కొందరు ప్రతిపక్షాల నాయకులు పని గట్టుకొని దుష్ప్రచారాలు చేస్తున్నారని అలాంటి ప్రచారాలను తిప్పికొట్టాలని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి కుటంబాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రతిపక్షాలు కుట్రలు చేస్తున్నాయని, వారి కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం అసన్నమైందని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులను తప్పుదోవ పట్టించేందుకు టీఎస్‌పీఎస్సీ వ్యవహారంలో ప్రభుత్వానిదే తప్పని ప్రచారం చేస్తున్నారని, వాస్తవాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందని పై ఉందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రానికి సాధ్యం కాని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి అగ్రగామిగా నిలిచిందని అన్నారు. రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి గడప గడపకు అందేలా చూస్తున్నారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ మన్నె కవిత, మున్సిపల్ ఛైర్మన్ నరేందర్, మున్సిపల్ వైస్ ఛైర్మన్ నటరాజన్, ప్రధాన కార్యదర్శి చిపిరి రవియాదవ్, మండల అధ్యక్షుడు లక్ష్మణ్‌నాయక్, ఎస్సీ, ఎస్టీ కమీషన్ మాజీ సభ్యులు రాంబల్‌నాయక్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నారాయణరెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ బక్కన్న యాదవ్, వైస్‌ఛైర్మన్ పాండు రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీలు సూర్యప్రకాష్, సాయికృష్ణ, మాజీ మున్సిపల్ ఛైర్మన్ విశ్వం, మాజీ ఎంపీపీలు బెంది శ్రీనివాస్‌రెడ్డి, శివరాములుగౌడ్, వన్నాడ ప్రకాష్ గౌడ్, ఆకుల మల్లేష్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజావరప్రసాద్, పాతూరి వెంకట్‌రావు, ఆకుల శ్రీశైలం, జమృత్‌ఖాన్, లింగారం పెంటయ్య, చేగూరి వేణుగోపాల్, యాదవచారి, లంకాల రాఘవేందర్‌రెడ్డి, నందారం ఆశోక్‌యాదవ్, కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంటిఎస్ రైలును వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీ

**-శంషాబాద్ సంబరాలు చేసుకున్న ప్రజలు**



ఎంఎంటిఎస్‌లో ప్రయాణిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంషాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త :** నగర శివారు ప్రజలు ఎప్పుడు ఎప్పుడు అని ఎదురుచూస్తున్న ఎంఎంటిఎస్ రెండవ దశ రైలును ప్రధాని నరేంద్రమోడీ శనివారం వర్చువలుగా ప్రారంభించారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఎంఎంటిఎస్ రైలుతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.ఒక్క వెయ్యి నాలుగు వందల కోట్ల రూపాయలతో కాచిగూడ ,మహబూబ్‌నగర్ వరకు 85 కిలోమీటర్ల రైల్వే పట్టాల డబ్లింగ్ పనులను జాతికే అంకితం చేశారు.శంషాబాద్‌తో పాటు శివరాంపల్లి బుద్వేల్ కాటేదాన్,మైలార్‌దేవ్‌పల్లి ,పద్మశాలి పురం,రాజేంద్రనగర్ తదితర ప్రాంతాల ప్రజలు ఎప్పటినుండో ఎదరుచూస్తున్న ఎంఎంటిఎస్ రైల్వేను శంషాబాద్ వరకు ప్రారంభించారు.ఈ రైలు శంషాబాద్ నుండి బుద్వేల్ ,శివరాంపల్లి ఫలక్ నామా మీదుగా సికింద్రాబాద్ లింగంపల్లి వరకు ప్రజలకు సేవలు అందించనున్నది, ఉందానగర్ రైల్వేస్టేషన్‌లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,జడ్పిటిసి నీరటి తన్విరాజు ముదిరాజ్,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మాజీ సర్పంచ్ గణేష్ గుప్తా,తదితరులు ఎంఎంటిఎస్ రైలు ప్రారంభోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.ఉందానగర్ రైలు ఎక్కిన వీరు బుద్వేల్ వరకు ప్రయాణం చేసి అక్కడి దిగిపోయారు.ఈ కార్యక్రమంలో పలువురు రైల్వే అధికారులతో పాటు స్థానిక నాయకులు కొలను మహేందర్ రెడ్డి,మేకల వెంకటేష్ ముదిరాజ్,కొనమొల్ల శ్రీనివాస్,యూఎస్ రాములు,బిజెపి నాయకులు దేవేందర్,సేవెళ్ల మహేందర్, శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.ఎంఎంటిఎస్ రైలు ప్రారంభిస్తున్న విషయం తెలుసుకున్న అనేక మంది గ్రామస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇంత కాలానికి తమ కోరిక నేరవేరిందని తమ చిరకాల కోరిక తీర్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి రైల్వే శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిందే

**-మండల సాధన సమితి సభ్యులు**




దీక్షలో పాల్గొన్న మండల సాధన సమితి సభ్యులు

**పెద్దేముల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** తట్టెపల్లిని మండల కేంద్రంగా చేయవలసిందేనని మండల సాధన సమితి సభ్యులు యంపిటిసి శంకర్, మాజీ సర్పంచ్ వీరేశం, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గోపాల్ డిమాండ్ చేశారు.శనివారం పెద్దేముల్ మండలంలోని తట్టెపల్లి చౌరాస్తాలో చేపట్టిన రిలే నిరహర దీక్ష రెండో రోజుకు చేరుకుంది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తట్టెపల్లి నుంచి పెద్దేముల్ మండల కేంద్రంకు చేరుకోవడానికి ఎన్నో వ్యయ ప్రయాసాలు ఒనర్చుతున్నామని అన్నారు. తట్టెపల్లి చాల వెనుకబడిన ప్రాంతం కాబట్టి మండల కేంద్రంగా తప్పనిసరి చేయవలసిందేనని అన్నారు. కర్ణాటక ప్రాంతంకు అతి దగ్గరలో ఉండటమే కాకుండా అభివృద్ధికి నోచుకోవడంలేదని అందుకు తట్టెపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వ హయంలో ఎన్నొ నూతన మండలాలను ఏర్పాటు చేశారని, గిరిజనులు అత్యధికంగా నివసించే తట్టెపల్లి ప్రాంతాన్ని కూడా మండల కేంద్రంగా ప్రకటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయన్ గౌడ్,జగన్,తట్టెపల్లి పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ ప్రభుకుమార్,రమేష్, ఉపసర్పంచ్ విద్యాకర్, మాజీ సర్పంచ్‌లు బాబు సింగ్, శివరాం, రాంచంద్రయ్య,తట్టెపల్లి గ్రామ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు ఖదీర్, వార్డు మెంబర్లు శివకుమార్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

# తలకొండపల్లి మండలంలో జడ్పిచైర్‌ప్సన్,ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

**-పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు**

**తలకొండపల్లి ఏప్రిల్8,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు శనివారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితా రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పిటిసి ఉప్పల వెంకటేష్‌లు పాల్గొని ప్రారంభించారు.జిల్లా పరిషత్ నిధుల నుంచి ఇప్పటివరకు 2.5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని ఆ పనులు పూర్తి కావటంతో మండలంలో సుడిగాలి పర్యటన చేసి ప్రారంభించారు.తలకొండపల్లి మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో 5లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు పనులు,మెదక్‌పల్లి గ్రామంలో 5లక్షల రూపాయలతో నిర్మించిన అండర్ డ్రైనేజీ పనులు ,సంగాయిపల్లి గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు,రాంపూర్ గ్రామంలో నిర్మించిన సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.పడకల్ గ్రామంలో సిసి రోడ్డు పనులు,దేవుని పడకల్ గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు, తుమ్మలకుంట తండా గ్రామంలో సిసి రోడ్డు పనులు, చీపునుంతల గ్రామంలో సిసి రోడ్డు అండర్ డ్రైనేజీ పనులు కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు.పడకల్ గ్రామంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ నిర్మించిన ఇండ్లను ప్రారంభించారు.రాంపూర్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి జడ్పిచైర్‌ర్సన్ అనితారెడ్డి ,ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాల్లో రాంపూర్,చీపునుంతల ,సంగాయిపల్లి గ్రామాల్లో వర్గాలుగా వీడిపోయి చెదురు మదురు సంఘటనలు జరిగాయి. చీపునుంతల గ్రామంలో ఎమ్మెల్యే ఫోటో లేకుండా ప్లెక్సీ వేశారని చీపునుంతల మాజీ సర్పంచ్ వెంకటయ్య ఆరోపిస్తే నినాదాలు చేశారు.అక్కడున్న ఎమ్మెల్యే, జడ్పిటిసి వర్గియిలు పరస్పర నినాదాలు జై జైపాల్ యాదవ్,జై బీఆర్ఎస్ అంటు ..జడ్పిటిసి వర్గియిలు జై వెంకటేష్ అని నినాదాలు చేసుకోగా ఆమనగలు సిఐ ఉపేందర్ కల్పించుకొని ఇరువర్గాలను శాంతింపం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్,ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్‌బీఆర్ఎస్ మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శంకర్,రైతు కమిటీ అధ్యక్షుడు నరసింహ, దశరథ నాయక్,సర్పంచ్‌లు సంఘం అధ్యక్షుడు గోపాల్ నాయక్,వరలక్ష్మీ రాజేందర్ రెడ్డి,ధరణి శివశంకర్ రెడ్డి,శ్యాంసుందర్ రెడ్డి,రమేష్,శ్రీశైలం,లక్ష్మణ్ నాయక్,రఘుపతి,రమేష్ యాదవ్,ఎంపిటిసి జోగు రమేష్,సుధాకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



మెదక్‌పల్లిలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తున్న జడ్పిచైర్‌పర్సన్,ఎమ్మెల్యే,జడ్పిటిసి,తదితరులు దృశ్యం

## ప్రశాంతంగా ఎస్సై మెయిన్స్ పరీక్షలు

**-కట్టుదిట్టమైన బందోబస్తు**

**-శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి**




**మొయినాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** ఎస్ఐ మేయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని శంషాబాద్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగిన తెలంగాణ పోలీస్ ఎస్ఐ పరీక్షలు జరిగాయి మొయినాబాద్ మండలంలోని చిల్కూర్ రెవెన్యూలో గల గ్లోబల్ కాళశాలలో జరిగిన ఎస్ఐ మేయిన్స్ పరీక్ష ప్రశాంతంగా ముగిసిందని డిసిపి జగదీశ్వర్ రెడ్డి అన్నారు. పరీక్షకేంద్రాన్ని డిసిపి, చేవెళ్ల ఏసిపి ప్రభాకర్ ప్రతేకంగా సందర్శించి, అక్కడి సిబందికి తగు సూచనలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ బందోబస్తులో ప్రశాంతంగా పరీక్షలు ముగిసాయని, ఎప్పటికప్పుడు అప్‌డేట్‌ను తెలుసుకుంటు, వారికి తగిన సూచనలను తెలియజేయడం జరిగింది, పరీక్షా కేంద్రం వద్ద ముగ్గురు ఇన్స్పెక్టర్లను, 6 గురు ఎస్ఐలను, మొత్తం 66 మంది సిబ్బందితొ పరీక్ష కేంద్రాన్ని కట్టుదిట్టంగా నిర్వహించామని తెలిపారు, మొత్తం మేయిన్స్ 3084 మంది అభ్యర్దులు ఉంటే, అందులో 98 శాతం మంది హాజరయ్యారని, అన్నారు, ఈ కార్యాక్రమంలో సిఐ లక్ష్మిరెడ్డి మరియు హాజరయ్యారన్నారు,

## రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వార్డు సభ్యులు

**కొడంగల్,ఏప్రిల్ 8(ప్రభాతవార్త :** కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి గ్రామానికి చెందిన పలువురు వార్డు సభ్యులతో పాటు వివిధ పార్టీల నుంచి టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు శనివారం గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ అద్యక్షులు బాల్‌రాజ్,ఎండీ.ముస్తాక్,బి.వెంకటయ్య,మాజీ సర్పంచ్ దత్తుసింగ్‌ల ఆద్వర్యంలో అప్పాయిపల్లికి చెందిన వార్డు సభ్యులు అగ్గనూర్ మల్లేష్,పిల్లికండ్ల భగవంత్,రుద్రారం నర్సిములు,శేఖర్‌గౌడ్,అంజయ్యగౌడ్,కర్య వెంకటప్ప,ఎం.నారాయణ,దేశభాయ్ రాములు తదతరులు వివిధ వాహనా ల్లో హైద్రాబాద్‌కు తరలివెళ్లారు.హైద్రాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి సమక్షంలో వారంతా కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పార్టీలో చేరిన వారికి కండువాలతో కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# సౌకర్యాల లేమితో శ్మశాన వాటిక

**-అంత్యక్రియల సమయంలో ఇబ్బందులు**
**-పట్టించుకోని పాలకులు, అధికారులు**
**-ఆవేదన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు**

**మేడ్చల్, ఏప్రిల్ 8. ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్మశాన వాటికలను అత్యంత సుందరంగా తీర్చిదిద్ది అహ్లాదం పంచే ఉద్యానవనాల మాదిరిగా మారుస్తూ వాటిని వైకుంఠదామాలుగా మారుస్తున్న తరుణంలో నియోజకవర్గ కేంద్రమైన మేడ్చల్ పట్టణంలో ప్రముఖ స్మశాన వాటికను మాత్రం పాలకులు, అధికారులు నిర్లక్ష్యంగా వదిలివేయడం పట్ల తీవ్ర విమర్శలు వెలువడుతున్నాయి. మేడ్చల్ రైల్వే స్టేషన్ సమీపంలో గల స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఉన్న వైకుంఠదామం ఎలాంటి అభివృద్ధికి నోచుకోకపోవడంతో అక్కడి ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటిలోని మూడు వార్డుల వారికి అందుబాటులోకి వచ్చే ఈ స్మశాన వాటిక అభివృద్ధిలో భాగంగా కేవలం దహన వాటికను మాత్రమే నిర్మించినప్పటికిని మిగతా పనులను మాత్రం అలాగే వదిలివేశారు. ఎకరానికి పైగా ఉన్న ఈ స్థలంలో చెత్తా చెదారం, ముళ్ల కంపలు పేరుకుపోయినా కూడా పాలకులు పట్టించుకోకపోవడం శోచనీయం. వైకుంఠదామాల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా సమృద్ధిగా నిదులు ఉన్నప్పటికి, ప్రభుత్వ సమావేశాలు ఎక్కడ జరిగినా వైకుంఠ దామాలకు నిధులు సమకూరుస్తున్నామని అటు అధికారులు, ఇటు నాయకులు చెబుతున్నా తమ పరిధిలోని స్మశానవాటికను అభివృద్ధి చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆ ప్రాంత ప్రజలు ఆరోపిస్తున్నారు. వ్యక్తులు స్వర్గస్తులైన అనంతరం వారి అంత్యక్రియలకు, ఇతర కర్మలకు గాను వివిద కార్యక్రమాలు చేసేందుకు ఎంతో మంది అక్కడికి వచ్చే క్రమంలో ఉండటానికి నీడ లేకపోవడమే కాకుండ స్నానాలు గదులు, నీటి వసతి సక్రమంగా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. లైట్లు లేని కార ణంగా రాత్రి వేలల్లో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన స్థానిక కౌన్సిల ర్‌తో పాటు మున్సిపల్ చైర్మన్, అధికారులు కూడ పట్టించుకోవడం లేదని స్థానిక బస్తీవాసులు పీఆర్ లక్ష్మణ్, శివ ప్రసాద్‌తో పలవురు ఆరోపిస్తున్నారు.



రైల్వే స్టేషన్ సమీప శ్మశాన వాటికలోని సమాదుల పక్కన పేరుకుపోయిన చెత్త



శ్మశాన వాటికలో నిరుపయోగంగా మారిన నల్లాలు

## సెయింట్ జూడ్స్ పరీక్ష కేంద్రాన్ని తనిఖి చేసిన కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** పదవ తరగతి పరీక్షలను పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.శనివారం వికారాబాద్ పట్టణంలోని సెయింట్ జూడ్స్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రంలో మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉంచాలని,సిసి కెమెరాలు,తాగునీటి వసతి సౌకర్యాలు ఉన్నాయా లేదాని ఫ్లయింగ్ స్క్వాడ్,పోలీసులు ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో సెల్ ఫోన్‌తో లోనికి ఎవరిని కూడా అనుమతించవద్దని,ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌ను కలెక్టర్ సూచించారు.సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షలను జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్‌ను సూచించారు.జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంపిడివో సత్తయ్య,చీఫ్ సూపర్ ఇంటెండెంట్ రామిరెడ్డి,డిపార్ట్‌మెంట్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.





స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**కొమురవెల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేక్‌గౌడ్ శనివార దర్శించుకొని ప్రత్యేక పూజల చేశారు. అనంతరం స్వామి వారి నిత్య కళ్యాణం, అభిషేకం, పట్నాలు వేసి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అలయ ఈవో బాలాజీ ఎమ్మెల్యేను సత్కరించారు.

## బాధితున్ని పరామర్శించిన ఎమ్మెల్యే



బాధితున్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బందారుపల్లి గ్రామానికి చెందిన విలేజ్ హెల్పర్ మహేందర్ విద్యుత్ షాక్‌తో ఉస్మానియా అసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు శనివారం పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితునికి అర్థిక సహాయం అందించారు. ఉస్మానియా అసుపత్రి డాక్టర్ల బృందంతో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన సర్పంచ్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న దృశ్యం

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండలంలోని చందాపూర్ శుక్రవారం రాత్రి సర్పంచ్ బొడ్డు నర్సింలు అధ్వర్యంలో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ముస్లిం సోదరులకు అల్లా అశీస్సులు ఉండాలని కోరారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, అత్మకమిటీ చైర్మన్ నర్సెట్టి మల్లేశం, ఉప సర్పంచ్ చంద్రం, నాయకులు సుభాష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డి మరణం పార్టీకి తీరని లోటు



నివాళులర్పిస్తున్న దృశ్యం

**తొగుట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుడికందుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామారం గోపాల్‌రెడ్డి(44) అకాల మరణం ఎంతో కలిచివేసిందని.. అయన మరణం పార్టీకి తీరని లోటని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి అవేదన వ్యక్తం చేశారు. గుడికందులకు చెందిన గోపాల్‌రెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం వేకువ జామున మరణించాడు. సొసైటీ చైర్మన్ కన్నయ్యగారి హరికృష్ణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్యలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు. బాధిత కుటుంబీకులను పరామర్శించిన వారిలో సర్పంచ్ గంగనిగల్ల మల్లయ్య, మార్కెట్, అత్మకమిటీ డైరెక్టర్లు బాల్‌రెడ్డి, బైరాగౌడ్, నాయకులు నీలంరెడ్డి, గురువారెడ్డి, రమేష్‌గౌడ్, గోరిట గురువారెడ్డి, ఎల్లం, కిష్టాగౌడ్, ఈశ్వర్, పులి యాదయ్య, పాక రాజు, గోపాల్‌రెడ్డి, బైరారెడ్డి, కొల్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేర్యాలలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**చేర్యాల, ఏఫ్రిల్ 8, ప్రభాతవార్త**

చేర్యాల శివారు కడవేర్గు గ్రామానికి వెళ్ళె రోడ్డు, రేణుక గార్డేన్ సమీపంలోని పంటపోలాల్లో శనివారం ఒగుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్‌టీం ఆధారంగా వివరాలు సేకరిస్తున్నట్లు అలాగే గుర్తు తెలియన వ్యక్తి శవం కింద కేసు నమోదు చేసి,మృతదేహాన్ని పోస్టుమార్టంకు తరలించారు. అనంతరం దర్యాప్తు చేసి పూర్తి వివరాలు వెల్లడిస్తామని పోలీసులు తెలిపారు.మృతుని శరీరంపై పూర్తిగా గాయాలు ఉండటంతో హత్యన..లేక.. అత్మహత్యన అని పలువురు అనుకుంటున్నారు.

## కొహేడ ఎల్లమ్మ గుడిలో చోరీ



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

**కొహేడ, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని కొహేడ ఎల్లమ్మ దేవాలయంలో గుడి గేట్ తాళం పగలగొట్టి గుడి లోపలికి వెళ్లి హుండీ పగలగొట్టి నగదును దోచుకెళ్లిన సంఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. హుండీలో ఉన్న రూ. 5 వేల నగదు, వెండి వస్తువులను ఎత్తుకెళ్లినట్లు ఎల్లమ్మ గుడి అధ్యక్షులు ముంజ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ విషయమై కొహేడ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని ఎస్ఐ నరేందర్‌రెడ్డి సంఘట స్థలాన్ని పరిశీలించారని తెలిపారు.

# మోడీ పర్యటనను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



పాత బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఎం నాయకులు

**చేర్యాల,ఏఫ్రిల్ 8, ప్రభాతవార్త**

ప్రధాన మ ంత్రి నరేంద్రమోడి హై్రదబాద్ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా చేర్యాల పట్టణ కమిటి ఆధ్వర్యంలో పాత బసా ండ్ వద్ద మోడీ గోబ్యాక్ అంటూ ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిపి ఎం పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర విభజన చట్టం ప్రకారం దక్కాల్సి న హక్కులు వాటాలను కేంద్రంలోని మోడి ప్రభుత్వం నిరకారిస్తుం దని వాటిని నిర్లక్ష్యం చేస్తూ వివక్షను ప్రదర్శిస్తూ తీవ్ర అన్యాయం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటి సభ్యులు బండకింది అరుణ్ కుమార్, పట్టణ నాయకులు పోలోజు శ్రీహరి, రాళ్ళబండి భాస్కర్, కొంగరి శ్రీధర్, ఎర్రబోస్ అశోక్, మేర్గోజు రాంచంద్రం, మంచాల నారాయణ పాల్గొన్నారు.

### సిపిఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేసిన తర్వాతనే ప్రధాన మంత్రి తెలంగాణలో అడుగుపెట్టాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ అన్నారు. శనివారం నరేంద్రమోడి హైదరాబాద్ పర్యటనను నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్త పిలుపు మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్మికులు కొట్లాడి తెచ్చుకున్న హక్కులను మోడి కాలరాస్తున్నారని విమర్శించారు. సిపిఐ జిల్లా సమితి ఈరి భూమయ్య, కుడిక్యాల బాల్‌మోహన్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఉడుగుల శ్రీనివాస్, గూడెపు సుదర్శన్, ఆవుశర్ల కృష్ణ, తిగుళ్ళ రాకేష్, తన్నీరు శ్రీనివాస్, లచ్చయ్య, కనకయ్య, సురేందర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

## సింగూరు జలాలు తెచ్చి సిర్గాపూర్‌ను సస్య శ్యామలం చేస్తా: ఎమ్మెల్యే

**సిర్గాపూర్, ఏప్రిల్ 8 ప్రభాతవార్త:** సింగూరు జలాలు తీసుకొచ్చి సిర్గాపూర్ మండలంతో పాటు కల్హేర్ మండలానికి కూడా సస్యశ్యామలం చేస్తానని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం సిర్గాపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళానికి ముఖ్య అతిథిగా వచ్చేసి ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బిజేపి, కాంగ్రెస్ పార్టీలకు భారస నాయకులు కార్యకర్తలు గుణపాఠం చెప్పాలని అన్నారు. గత కాంగ్రెష్ ప్రభుత్వంలో సిర్గాపూర్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేదని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్లు, వైద్యం, మంచినీటిసౌకర్యం ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. తమ టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదే అన్నారు. గత పాలకులు దోచుకునుడు, దాచుకునుడు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, పంటకు మద్దతు ధర, రైతు బంధు, భీమా , కల్యాణ లక్ష్మి, షాది ముభారక్, ఒకటేమిటి అనేక పథకాలు తీసుకోచ్చి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. గతంలో నల్లవాగు ప్రాజెక్టు మరమ్మతులకై రూ.14 కోట్లు తెచ్చి జేబులు కాంగ్రెస్ నాయకులు నింపుకున్నారే తప్ప చేసింది ఏమి లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చాకే నల్లవాగు కుడి ఏడమ కాల్వలను మరమ్మతులు చేసి రెండు పంటలకు నీరందేలా చేశామని అన్నారు. ఇప్పటికైనా ప్రజలు ఆలోచించి మోసం చేసిన కాంగ్రెస్ బీజేపీలకు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. మరోసారి తమకు అధికారం ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. సిర్గాపూర్ ఎంపీపీ అధ్యక్షులు జార మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, వెస్ ఎంపీపీ పరగ్‌బాయి మాధవరావు, మం డల పార్టీ అధ్యక్షులు సంజీవరావు, అరుణ్‌రాజ్, సర్పంచ్‌లు రవీందర్‌పాటిల్, సంజీవరెడ్డి, సాయాగౌడ్, నాయకులు సందీప్, యాదవరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకే ఇంటింటికి సిపిఐ

**-సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్**



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**హుస్నాబాద్‌రూరల్, ఏప్రిల్8, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టేందుకే ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్ వెల్లడించారు. శనివారం రోజున పట్టణంలోని అణభేరి, సింగిరెడ్డిల అమరుల భవన్‌లో ఈ నెల 14 నుండి మే 14వరకు నిర్వహించనున్న ఇంటింటికి సిపిఐ కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నూతన రేషన్‌కార్డులు ఇవ్వకపోగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమవ్వగా, కేంద్రపభుత్వం నిత్యవసర వస్తూల ధరలు పెంచుతూ పేద ప్రజలపై భారం మోపుతుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో ప్రజల సమస్యలను తెలుసుకుని సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించబోతున్నామన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## హుస్నాబాద్‌లో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ

**హుస్నాబాద్, ఏప్రిల్8, ప్రభాతవార్త**

గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకుని హుస్నాబాద్ మండల పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజున హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో రన్‌ఫర్ జీసస్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ రవిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభువైన ఏసుక్రీస్తుకు జై..లోక రక్షకునికి జై అంటూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ మున్సిపల్ కార్యాలయం నుండి గాంధీ చౌరస్తా, మల్లెచెట్టు చౌరస్తా మీదుగా అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగగా పాస్టర్ల సంఘం మండల అధ్యక్షుడు పాస్టర్ ప్రకాష్‌రెడ్డి ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల కార్యదర్శి డేవిడ్, నియోజకవర్గ కార్యదర్శి సోలోమన్, పాస్టర్లు మలాకీ, ఇజ్రాయిల్, జాన్సన్, దయాకర్, జాషువా, ఏలియా, సోదరిమనులు పాల్గొన్నారు.




రన్ ప్రారంభిస్తున్న మాజీ ఎంపిపి ఆకుల వెంకట్

## జర్నలిస్టులకు ఈ హెల్త్ కార్డులు ఎంతో ఉపయోగం

**రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి**

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

జర్నలిస్టులకు వారి కుటుంబాలకు ఈ హెల్త్ కార్డులు ఎంతగానో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి పేర్కొన్నారు. శనివారం నర్సాపూర్‌లోని ఆమె నివాసంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా నర్సాపూర్ మండలానికి చెందిన జర్నలిస్టులకు హెల్త్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నదని అన్నారు. ఈమేరకు జర్నలిస్టుల కుటుంబాలలో ఎవరికైనా అరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సూరారంలోని నారాయణ హృదయాల ఆసుపత్రిలో జర్నలిస్టులకు, వారి కుటంభ సభ్యులకు రాయితీ పై చికిత్సలు అందించడం జరుగుతుందని ఆమె తెలిపారు..జర్నలిస్టులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని ఆమె తెలిపారు. ఈమేరకు జర్నలిస్టులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం పై కూడ శ్రద్ద వహించాలని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి అన్నారు. సీనియర్ జర్నలిస్టు బిక్షపతిచారి, కె.శ్రీనివాస్, షణ్ముఖచారి, జె.శ్రీనివాస్, సుధాకర్, శ్రీశైలం, రాజుగౌడ్, కరీమొద్దీన్, రామస్వామి, కిరణ్, శేఖర్‌గౌడ్, శ్రీనివాస్, యాదగిరి, బాస్కర్, ప్రసాద్‌గౌడ్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జలాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అన్నదానం



జలహనుమాన్ ఆలయంలోవెలిసిన శ్రీజలాంజనేయస్వామి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని పెద్దచింతకుంట గ్రామ శివారులో వెలిసిన జలహనుమాన్ ఆలయంలో శనివారం పురస్కరించుకొని శ్రీజలాంజనేయస్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ మేరకు అన్నదాతలు సంగారెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతులతో పాటు భక్తులు భక్తి శ్రద్దలతో నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళ అధ్వర్యంలో వేద మంత్రాల మధ్యన జలాంజనేయస్వామికి జలా బిషేకం, పంచామృతాబిషేకం, చందన లేపనం, వంటి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. ఈమేరకు మధ్యాహ్నం అన్నదాతలు సంగా రెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతుల అధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నదానాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు సంగారెడ్డికి చెందిన మార్వాడి రాజెందర్ గాయిత్రి దంపతులు, ఆలయ పూజారి రాధాకృష్ణాశర్మ, శివ,రాజు పంతుళ్ళు, ఆలయ కమిటీ చైర్మన్ వడ్ల సుధాకర్‌చారి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నరేంద్ర మోడి సభకు తరిలి వెళ్ళిన బిజెపి నాయకులు



ప్రధాన మంత్రి నరేంద్ర మోడి బహిరంగ సభకు తరిలి వెళ్తున్న నర్సాపూర్ బిజెపి నాయకులు

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

హైద్రాబాద్ లోనిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడి భారీ భహిరంగ సభకు శనివారం నర్సాపూర్ నుండి నర్సాపూర్ బిజెపి నాయకులు భారీ ఎత్తున తరిలివెళ్ళారు. ఈసందన్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సింగాయిపల్లి గోపి, నర్సాపూర్ అసెంబ్లీ బిజెపి కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్, బిజెపి సీనియర్ రాష్ట్ర నాయకులు రఘువీరారెడ్డి ల అధ్వర్యంలో వాహనాల్లో తరిలి వెళ్ళడం జరిగింది. అంతకు మందు నర్సాపూర్ బిజెపి నాయకులందరు పట్టణంలో ర్యాలీగా వాహనాల వద్దకు వెళ్ళారు. బిజెపి నాయకులు, వివిద మండలాల బిజెపి అధ్యక్ష కార్యదర్శులు, వివిద మోర్చాల అధ్యలు భూత్ కమిటీ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు తదితరులు బారీ గా తరిలి వెళ్ళారు. బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ప్రధాని నరేంద్రమోడి భహిరంగ సభను విజయవంతం చేయడానికి తరిలి వెళ్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి నాగరాజు ,వెల్దూర్థి మండల బిజెపి అధ్యక్షులు నర్సింలు, చిలిచెడ్ బిజెపి అధ్యక్షులు దశరథ, వివిద మండలాల ప్రధాన కార్యదర్శులు, వివిద మోర్చాల అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇంచార్జులు, భూత్ కమిటీ అధ్యక్షులు ,నియోజకవర్గ సీనియర్ నాయకులు, మండల నాయకులు, కార్యక్తలు బారీగా తరిలి వెళ్ళారు.

## నర్సాపూర్ లో దోమల నివారణకు చర్యలు తీసుకోవాలి

**నర్సాపూర్ రూరల్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

నర్సాపూర్ పట్టణంలో దోమల బెడద అధికమవుతున్నందున పట్టణ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని ఏ వార్డులో చూసిన దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఈమేరకు పట్టణంలోని ప్రజలు పలువురు ఈ దోమల నివారణకు మున్సిపల్ శాఖ అధ్వర్యంలో తగిన చర్యలు తీసుకోవాలని అంటున్నారు. కాగా ఈ దోమల వల్ల పట్టణంలోని ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దీంతో వారికి జ్వరాలు , ఇతర వ్యాధులు వస్తున్నట్లు ఎంఆర్‌పిఎస్ నాయకులు ముత్యం సుదర్శన్ మాదిగ అవెదన వ్యక్తం చేశారు. ఇప్పటి కైనా మున్సిఫల్ కమీషనర్, అధికారులు స్పందించి పట్టణంలో దోమల పాగింగ్ మిషన్ తో దోమల నివారణ చర్యలు తీసుకోవాలని అదేవిదంగా మురికి కాలువల్లో బ్లీచింగ్ పౌడర్ ను పిచికారి చేయాలని నర్సాపూర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పాఠశాల అభివృద్ధి పనుల్లో లోపిస్తున్న నాణ్యత



కొండాపూర్‌లో నాసిరకం పనులను చూపుతున్న మాజీ ఎంపిటిసి గోపాల్‌రెడ్డి

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని ప్రభుత్వ పాఠశాల మరమ్మత్తు పనులు నాసిరకంగా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన పాఠశాల ఆవరణలో జరుగుతున్న పనులను పరిశీలించి నాణ్యత లేని పనులపై ఆందోళన వ్యక్తం చేశారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా రూ.30 లక్షలతో ఇక్కడ పాఠశాల భవనం మరమ్మత్తు పనులు చేపడుతున్నారని కాంట్రాక్టర్ నాణ్యత లేని పనులు చేస్తున్నా మున్సిపల్ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని పేర్కొన్నారు. పాత భవనాలపై ఫ్లోరింగ్ చేసి రోజుల తరబడి నీటి క్యూరింగ్ చేయడం లేదని అధికారులు విచారణ జరిపి కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని గోపాల్‌రెడ్డి కోరారు.

## సింగరేణి సంస్థ రక్షణ కోసం ఐక్యంగా పోరాడుదాం

**-సిపిఎం పార్టీ నల్ల బ్యాడ్జీలతో నిరసన**



నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు.

**బొంరాస్‌పేట్, ఏప్రిల్8, ప్రభాతవార్త :**

భారత ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటనను వ్యతిరేకిస్తూ సిపిఎం పార్టీ నాయకులు బుస్స చంద్రయ్య దుద్యాల్ మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలతో తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేట్‌పరం చేయడాన్ని వ్యతిరేకించాలన్నారు. సంస్థరక్షణ కోసం అందరం ఐక్యంగా పోరాడుదాం అన్నారు. నరేంద్రమోదీ ప్రధానమంత్రి కాకముందు గ్యాస్ సిలిండర్ ధర కేవలం 5వందలు ఉండగాతర్త 12వందల రూపాయాలకు చేరిందన్నారు. అలాగే నిత్యవసరాల ధరలు కూడా విపరితంగా పెరగడంతో సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఏర్పాడ్డయని అన్నారు. దేశం సంపదను దొచుకోని బయటి దేశాలకు వెళ్ళిన వారి నుండి డబ్బునుతిరిగి మన దేశానికి తెచ్చి ప్రతి పేదవాడికి 15లక్షలు బ్యాంకుఖాతాలో జమాచేస్తానని నేటికి కూడా జమాచేయలేదన్నారు. శనివారం ప్రధాని రాష్ట్రంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవ పర్యటనకు రావడంతో మోదీ గో బ్యాక్ అంటూ సిపిఎం నాయకులు నల్లబ్యాడ్జీలను ధరించి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, మహేష్, కరణ్, వెంకటయ్య, మొగులయ్య, పాల్గోన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలను ఏర్పర్చుకోవాలి

**శంకర్‌పల్లి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

స్వయం ఉపాధి అవకాశాలను ఏర్పర్చుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. మోకిల గ్రామంలో శనివారం ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డితో కలిసిశ్రీశ్రీ రాఘవేంద్ర ఉడిపి రెస్టారెంట్ (సౌత్ అండ్ నార్త్)ను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... దినదినాభివృద్ధి చెందుతున్న మోకిలలో మంచి రెస్టారెంట్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ఓనర్ లలితశ్రీనివాస్‌ను అభినందించారు. మోకిల రానున్న కాలంలో అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈకార్యక్రమంలో గుడిమల్కాపూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ వెంకట్‌రెడ్డి, సొసైటి చైర్మెన్ శశిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ పాపారావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ రాజునాయక్, ఎంపీటీసీ యాదగిరి, సర్పంచ్ పొడవు శ్రీనివాస్, కౌన్సిలర్ శ్రీనాథ్‌గౌడ్, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, నాయకులు జంగయ్యయాదవ్, వాసుదేవ్‌కన్నా, గోపాల్‌రెడ్డి, లింగం ముదిరాజ్ తదితరులున్నారు.

## వాహనాదారులు వాహనాలకు నంబర్ ప్లేటు కలిగి ఉండాలి

**మిరుదొడ్డి, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**

ప్రతి వాహనాదారుడు విధిగా హవానాలకు నంబర్ ప్లేటు కలిగి ఉండాలని ఎస్ఐ గంగరాజు అన్నారు. అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో భూంపల్లి ఎస్ఐ గంగరాజు తన సిబ్బందితో కలిసి శనివారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాహనాలకు నంబర్ ప్లేటు లేకుంటే చట్ట పరంగా చర్యలు తప్పవన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవన్నారు. ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగానే వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగు తుం దన్నారు. ఎఎస్ఐలు బిక్క నాయక్, రవీందర్, సిబ్బంది మధు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

### స్వర్గీయ అరీజ్ పిరోజ్ షా ఖంబాటాకు పద్మశ్రీ పురస్కారం

**శామీర్‌పేట ఏప్రిల్8, ప్రభాతవార్త :** రస్నా గ్రూపు వ్యవస్థాపకుడు, చైర్మన్ దివంగత అరీజ్ పిరోజ్ షా ఖంబాటాకు పద్మశ్రీ పురస్కారాన్ని ఆయన మరణానంతరం అందించారు. గుజరాత్ రాష్ట్రంలో వాణిజ్యం పరిశ్రమల రంగంలో ఆయన సేవలకు గాను ఈ అవార్డు ఇచ్చారు. దేశంలో అత్యున్నత పౌర అవార్డులలో ఒకటైన పద్మశ్రీని ఖంబాటా జాతీ నిర్మాణంలో జీవితాంతం అందించిన సేవలకు గుర్తింపుగా ప్రకటించారు. ఆయన తరపున భార్య పెర్సిస్ అరీజ్ ఖంబాటా, కుమారుడు పిరుజ్ ఖంబాటా దీన్ని స్వీకరించారు.

## ప్రధాని మోడీ సభకు తరలివెళ్లిన నాయకులు

**మెదక్ అర్బన్, ఏప్రిల్8 ప్రభాతవార్త:**

హైదరాబాద్ పరేగ్ గ్రౌండ్‌లో జరుగనున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సభకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మెదక్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి తరలి వెళ్లారు. జిల్లా ప్రధాన కార్యదర్శులు బానప్పగారి సుధాకర్‌రెడ్డి, నల్లాల విజయ్, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధుసూదన్, మండలాల అధ్యక్షులు నాయిన ప్రసాద్, రంజిత్‌రెడ్డి, ఆకుల ప్రభాకర్, జిల్లా నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు.



బ్రియాన్ డబుల్స్, ప్రెసిడెంట్, సిఈఓ సింక్రోని తన హైదరాబాద్ పర్యటన సందర్భంగా సలార్‌పురియా సత్వ నాలెడ్జ్ సిటీలో ఐక్యతను చిహ్నంగా ఫికస్ మైక్రోకార్పా బోన్సాయ్‌ను నాటారు. ఆయనతో పాటు సుధాన్షు భరద్వాజ్, జనరల్ మేనేజర్ ,సలార్పురియా సత్వ నాలెడ్జ్ సిటీ, రమేష్ కంభంపాటి ఇండియా ఫైనాన్స్ సింక్రోని ఆండి పొన్నెరి, ఎస్‌విపి బిజినెస్ లీడర్ ఇండియా సింక్రోనీ ,బిల్ రీనర్ ఎస్‌విపి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్, సింక్రోనీ ఉన్నారు.

## మీని బ్రిడ్జి నిర్మాణానికి రూ.70లక్షలు మంజూరు
### -సర్పంచ్ దండు ఇస్తారి


సర్పంచ్ దండు ఇస్తారికి నిధుల మంజూరు పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని సుల్తాన్‌పల్లి - కేబి దొడ్డి గ్రామాల మధ్యన రోడ్డుపై నూతన మీని బ్రిడ్జి నిర్మాణం కోసం 70 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు సుల్తాన్‌పల్లి గ్రామ సర్పంచ్ దండు ఇస్తారి తెలిపారు.రెండు గ్రామాల మధ్యన ఉన్న కల్వర్టు శిథిలావస్థకు చేరి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుండడంతో తాము రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి తమ సమస్యను వివరించడం జరిగిందని అన్నారు.అందుకు స్పందించిన ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి 70లక్షల రూపాయలు మంజూరు చేయించారని తెలిపారు.కల్వర్టుకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటీ తన్వీరాజు ముదిరాజ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి
### -బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి

**నందిగామ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన నందిగామ విక్టరీ మైదానంలో ఆదివారం ఉదయం 10 గంటలకు జరిగే బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు,అభిమానులు,బీఆర్ఎస్ శ్రేణులు ,రైతులు,సంక్షేమ పథకాల లబ్ధిదారులు భారీ సంఖ్యలో తరలిరావాలని నందిగామ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నోముల పద్మారెడ్డి పిలుపునిచ్చారు.ఉదయం 9 గంటలకు చాకలిదనిగుట్ట తండా గ్రామపంచాయతీ పరిధిలోని తాటిగడ్డ తండాలో సిమెంట్ రోడ్డు,వాటర్ ఫిల్టర్ కేంద్రాన్ని ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్,ప్రారంభిస్తారని చెప్పారు.అనంతరం నందిగామలో జరిగే ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఎమ్మెల్యే ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారని తెలిపారు.బీఆర్ఎస్ అగ్రశ్రేణి నేతలు హాజరైయ్యే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

## బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు


బీఆర్ఎస్‌లో చేరుతున్న పలువురు నాయకులు

**తలకొండపల్లి ఏప్రిల్8,ప్రభాతవార్త :**
మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్,బిజెపి పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు.జిన్కుట్ల సత్యనారాయణ గౌడ్ ,పులిజాల బాలకృష్ణ గౌడ్‌లును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పిచైర్‌పర్సన్ అనితా రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,సిఎల్ శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,దశరథ్ నాయక్,మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ,ఉప సర్పంచ్ తిరుపతి మద్దూరి సత్యం,మాజీ ఎంపిటిసి రవి స్వామిగౌడ్,అంబటి లక్ష్మయ్య,కుమ్మరి రవి,జాల జంగయ్య, గణేష్, వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత**
తలకొండపల్లి మండలంలోని జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన సప్పిడి బాల కిష్టయ్య శుక్రవారం మృతి చెందాడంతో మృతుని కుటుంబ సభ్యులను కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,జడ్పిచైర్‌పర్సన్ తీగల అనితా రెడ్డి,సర్పంచ్ వరలక్ష్మి,రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## నియంత పాలనను తరిమికొడదాం


కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**షాబాద్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త :**
ఇద్దరు నియంతలు దేశాన్ని, రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నాయని,నియంత పాలనను తరిమికొడదామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్,చేవెళ్ల నియోజకవర్గం యూత్ అధ్యక్షులు పెంటారెడ్డి తెలిపారు.శనివారం ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా పార్టీ నాయకులను ఉదయం 3గంటలకు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... దేశంలో మోడీ, రాష్ట్రంలో కేడీ అభివృద్ధి పనులు ప్రారంభించాలంటే ప్రతిపక్ష నాయకులను నిర్బంధించాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో నియంతపాలన పోవాలంటే రానున్న రోజుల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. అక్రమ అరెస్టులు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు.కార్యక్రమం లో ఎంపీటీసీ ఆశోక్, నాయకులు రవీందర్, శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్, జంగయ్య, రవీందర్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీనివాస్,నర్సింలు ఉన్నారు.

## బిసి రిజర్వేషన్లు పెంచాలి

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 8,(ప్రభాతవార్త):**
చట్టసభల్లో బిసి రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేస్తు బీఎస్‌పి మండల అధ్యక్షుడు అనంతయ్య ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమ కొనసాగుతుంది. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ముష్టిపల్లి, ఎదిర గ్రామాల్లో సంతకాలు సేకరించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పార్టీలు బిసి, ఎస్సీ, ఎస్‌టి, మైనారిటిల ఓటు బ్యాంకును వాడుకుంటునాయేతప్ప మేలు చేయడం లేదని అన్నారు. బీఎస్‌పి అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్ కుమార్ అన్ని వర్గాల అభివృద్ధి కోసం పాటు పడుతున్నారని, ఆయనకు అండగ నిలబడదామని అన్నారు.కార్యక్రమంలో మల్లెష్, బాలయ్య, రాధ కృష్ణ, నర్సింహులు, ఆంజనేయులు, రమేష్,విజయ్‌లు పాల్గొన్నారు.


సంతకాలు సేకరిస్తున్న బీఎస్‌పి నాయకులు

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విషం కక్కుతున్న కేంద్రం
### -కొడిగంటి చంద్రారెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నేతలు

**శంషాబాద్ ఏప్రిల్8,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణపై విషం కక్కుతున్నారని బీఆర్ఎస్ నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు.శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి,జిల్లా నాయకుడు నీరటి రాజు ముదిరాజ్,డిసిసిబి డైరెక్టర్ బురుకుంట సతీష్,దుద్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ....కేంద్ర ప్రభుత్వ విధానాలపై బిజెపి నాయకులు వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.తెలంగాణలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అనేక అవార్డులు అందజేసిందని మరోవైపు రాష్ట్రంలో అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడం లేదని సాక్షాత్తు ప్రధాన మంత్రి అబద్దాలు చెప్పడం విడ్డూరంగా ఉన్నదని అన్నారు.దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ అభివృద్ధిలో సంక్షేమ పథకాల అమల్లో అగ్రగామిగా ఉన్నదని అయినప్పటికి రాజకీయ పరపతి పెంచుకోవడం కోసం బిజెపి నాయకులు అనవసర రాద్దాంతం చేస్తున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ఆయన కుటుంబంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.తెలంగాణలో మళ్లీ ఎప్పుడు ఎన్నికలు జరిగినా 110 స్థానాల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని బిజెపికి ఇప్పుడున్న మూడు స్థానాలు కూడా దక్కవని వారు జ్యోషం చెప్పారు. ప్రస్తుతం ఉన్న నలుగురు ఎంపిలు కూడా గెలిచే పరిస్థితిలో లేరని అందుకే బీఆర్ఎస్ ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,మండల పార్టీ కార్యదర్శి ముచ్చర్ల మోహన్ రావు,సర్పంచ్ రామ్ గోపాల్ ,పార్టీ నాయకులు మోహన్ నాయక్, కోదూరు సత్యానందం,నీళ్ల శ్రీధర్ గౌడ్,మైలారం భిక్షపతి,పాల్గొన్నారు.

## మీర్జాపూర్ హనుమాన్ మందిరంలో ఘనంగా సామూహిక యజ్ఞాలు
### - పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి,మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి


పూడూరు మండలం మీర్జాపూర్ హనుమాన్ మందిరంలో జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,భక్తులు,తదితరులు

**పూడూరు, ఎప్రిల్ 8, ప్రభాతవార్త :**
పూడూరు మండల పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో గల హనమాన్ మందిరంలో శనివారం సమూహిక యజ్ఞాలు ఘనంగా జరిగాయి.శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠాపన,ధ్వజస్తంభం,బొడ్రాయి పున: ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగి 40రోజులు పూర్తైన సందర్భంగా వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ప్రత్యేక పూజలు,హోమాలు గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యుల అధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,డిసిసి అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డిలు వేరువేరుగా పాల్గొని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవధ్యానంకోసం కొంత సమయాన్ని కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ అద్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలోపలు వివిద గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.దీంతో గ్రామం అంతా హనుమాన్ నామ స్మరణతో మార్మోగింది.విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ అద్వర్యంలో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి పూడుగుర్తి మల్లేశం,మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు,ఎంపిటిసి సురేందర్ వివిధ పార్టీల నాయకులు గంగాధర్‌గౌడ్,భాస్కర్‌రెడ్డి,శ్రీశైలంగౌడ్,పలు గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలు చేపట్టిన వైఎస్సార్‌టీపీ
### - నిరుద్యోగులకు న్యాయం చేయాలంటున్న ఎం.డి.ఇబ్రహీం



దీక్షలు చేస్తున్న వైఎస్సార్‌టీపీ పార్టీ నాయకులు.

**షాద్‌నగర్, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, గత 9 సంవత్సరా లుగా సరియైన నోటిఫికేషన్లు లేక చాలా మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డారని వైఎస్సార్ టీపీ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం అన్నారు. శనివారం షాద్‌నగర్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు టీ-సేవ్‌లో భాగంగా ఆ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం ఆధ్వర్యంలో రిలే నిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... నిధులు, నియామకాలు, నీరు అనే నినాదాలతో పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలన వల్ల నేడు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా నిరుద్యోగులు ఉద్యోగాలు లేక, సరియైన పనులు చేయలేక కుటుంబ పోషన భారమై రోడ్డున పడే పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. టీఎస్‌పీఎస్సీ లో నెలకొన్న లీకేజీ వ్యవహారంతో నిరుద్యోగుల పరిస్థితి మరింత జఠిలమైందని, ఎప్పుడు నోటిఫికేషన్ వేస్తారో ఎప్పుడు లీకేజీలు జరుగుతాయో అనే అయోమయ పరిస్థితి నెలకొందని అన్నారు. పేపర్ల లీకేజీలో సరియైన న్యాయ విచారణ జరిపించి దోషులకు కఠిన శిక్షలు విధించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అన్యాయం అవుతున్న నిరుద్యోగుల పక్షాన వైస్సార్ టీపీపార్టీ పోరాడుతుందని, పార్టీ అధినేత్రి షర్మిలమ్మ అన్ని ప్రతిపక్షాలను ఏకం చేయాలని చూస్తున్నారని అన్నారు. నిరుద్యోగులకు న్యాయం జరిగే వరకు ఎలాంటి న్యాయ పోరాటాలకైన పార్టీ సిద్దంగా ఉంటుందని, వారికి అండగా ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో పార్టీ మరిన్ని ఉద్యమాలు చేయడానికి సిద్ధమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ టీపీ పార్టీ నాయకులు శీలం శ్రీను, డేవిడ్ రాజు, గోపీ నాయక్, నర్సింహ, వంశీరెడ్డి, రాము, కొక్కురవి, ఫైజాన్ అలీ, రవి ప్రకాష్, శ్రీశైలం, మల్లేష్, ఇలియాజ్, అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు


శామీర్‌పేట మండలం నుంచి ఆర్టీసి ప్రత్యేక బస్సులో ప్రధాని నరేంద్రమోదీ బహిరంగసభకు వెళ్తున్న బిజెపి నాయకులు, గ్రామాల మహిళలు,పలువురు


ఘట్‌కేసర్ నుంచి ప్రధాని మోడీ సభకు వెళ్తున్న బిజెపి నాయకులు

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
సికింద్రాబాద్‌లోని పేరెడ్ గ్రౌండ్‌లో శనివారం మధ్యాహ్నం జరిగిన ప్రధాని నరేంద్రమోదీ బహిరంగసభకు శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బిజెపి నాయకులు, పలువురు ప్రజలు ఆర్టీసి ప్రత్యేక బస్సులో తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి సూచనల మేరకు మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి ఆధ్వర్యంలో పలు బస్సుల్లో పార్టీ నాయకులు, గ్రామాల ప్రజలు, మహిళలు పాల్గొనటం జరిగింది. అయితే శామీర్‌పేట, మూడు చింతలపల్లి మండలాల్లోని గ్రామాల నుంచి, తూంకుంట మున్సిపాల్టీలోని వివిధ గ్రామాల నుంచి పలువురు బిజెపి నాయకులు, మహిళలు పలువురు గ్రామాల ప్రజలు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల్లో తరలివెళ్లి బహిరంగసభలో పాల్గొన్నారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, శామీర్‌పేట మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, మండల నాయకులు లక్ష్మణ్, పి.కుమార్‌గౌడ్,ఆర్.శ్రీకాంత్‌రెడ్డి, పవన్,శివ, శ్రీనివాస్, శ్రీకాంత్, మహేశ్, దేవేందర్, మల్లేశ్, తూంకుంట మున్సిపాల్టీ నుంచి మున్సిపాల్టీ బిజెపి అధ్యక్షులు పి.నర్సింహ్మారెడ్డి, పలువురు నాయకులు, మూడుచింతలపల్లి మండల బిజెపి నాయకులు,మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

**ఘట్‌కేసర్ నుంచి తరలిన బిజెపి శ్రేణులు....**

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:** సికింద్రాబాద్‌లో శనివారం జరిగిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ బహిరంగసభకు ఘట్‌కేసర్ నుంచి బిజెపి శ్రేణులు తరలివెళ్లారు. తెలంగాణ రాష్ట్రంలో పలు అభివృద్ది కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేసిన సందర్భంగా జరిగిన సభకు ఘట్‌కేసర్ మున్సిపల్, మండలం నుంచి పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆర్టీసీ బస్సులో తరలివెళ్లారు. ఎంపిపి వై.సుదర్శన్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు వి.హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు సిహెచ్.ప్రవీణ్‌రావుల ఆధ్వర్యంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మోడీ సభకు వెళ్లి వచ్చారు. ఎంపిటిసి కె.శోభారాణి, సీబీఎఫ్ సభ్యులు కె.మహిపాల్‌రెడ్డి, నాయకులు రామోజీ, అంజనేయులు, రామతీర్థ, రవీందర్‌రెడ్డి, శ్రీశైలం తదితరులు వెళ్లారు.

## ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి
### -గీతా కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్కయ్యగౌడ్


రుద్రారంలో ఈత చెట్లను నరికిన దృశ్యం

**కొడంగల్,ఏప్రిల్ 8ప్రభాతవార్త**
గీతా కార్మికుల జీవనాధారమైన ఈత చెట్లను నరికివేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గీతా కార్మిక సంఘం జిల్లా మల్కయ్యగౌడ్,కొడంగల్ గౌడ సంఘం అధ్యక్షులు బాబుగౌడ్‌లు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు శనివారం విలేకరులతో మాట్లాడుతు కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామంలో కొంత మంది గీత కార్మికుల పొట్ట కొట్టేలా జేసీబీ సహాయంతో ఈత చెట్లను నరికివేయాడిన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు అండగా వారి అభివృద్ధికై ప్రత్యేక దృష్టి సారించి సబ్సిడీ ద్వారా ఈత వనాల పెంపకంను చేపట్టి గీత కార్మికులకు అండగా నిలిచిందని,కానీ రుద్రారం గ్రామంలో కొంతమంది ఈత చెట్లను నరికి గీతా కార్మికుల పొట్ట కొడుతుండడం దురదృష్టకరమన్నారు.ఈత వనాలను ఇష్టానుసారంగా నరికిన వారిపపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా గౌడ్ సంఘం అద్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా జట్టు ఎంపిక


హకీంపేట్ స్పోర్ట్సు స్కూల్ గ్రౌండ్‌లో జిల్లా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన క్రీడాకారుల దృశ్యం

**శామీర్‌పేట, ఏప్రిల్ 8, ప్రభాతవార్త**
రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మేడ్చల్ జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు నిర్వాహకులు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజశేఖర్ పేర్కొన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 80మంది అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొన్నట్లు, వీరిలో ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను ఆయన అభినందించారు. ఈ నెల 15,16తేదీలలో హన్మకొండలో జరిగే తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ పోటీలకు జిల్లా నుంచి జట్టు పాల్గొనటం జరుగుతుందన్నారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా జట్టు క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. ఈ ఎంపిక కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ దయాళ్, అశోక్, లవకుమార్‌గౌడ్, ప్రశాంత్, క్రీడాకారుల తల్లిదండ్రులు, పిఇటిలు పాల్గొని అభినందించారు.

## ఘనంగా రన్ ఫర్ జీసస్ కార్యక్రమం


రన్ ఫర్ జీసస్‌లో పాల్గొన్న ఏసీపీ కుషాల్కర్, తదితరులు

**షాద్‌నగర్, ఏప్రిల్ 8, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గంలోని అన్ని క్రైస్తవ సంఘాలు ఒకటిగా కలిసి గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పండగలను పురస్కరించుకొని శనివారం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవంతంగా రన్ ఫర్ జీసస్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి షాద్‌నగర్ ఏసీపీ కుష్కాలర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జోసఫ్ అంజన్న మాట్లాడుతూ... ఇలాంటి కార్యక్రమం విజయవంతంగా జరగడానికి సహకరించిన అన్ని క్రైస్తవ సంఘాల వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాని అన్నారు. పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ నుంచి ప్రారంభమైన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం షాద్‌నగర్ చౌరస్తా ముఖ్యకూడలీ వరకు పలు ప్రాంతాల్లో అధిక సంఖ్యలో సుమారు 500 వందల మందికిపైగా క్రైస్తవ సోదరి, సోదరులు, చర్చి పాస్టర్లు, సంఘ పెద్దలు యువకులు, సంఘాల సభ్యులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జోసప్ అంజన్న, వైస్ ప్రెసిడెంట్ డేనియల్, సెక్రటరీ స్వామి దాసు, ట్రెజరర్ వై.అభిషేక్ అబ్రహం, కౌన్సిలర్ శాంత సికిందర్, కోఆప్షన్ మెంబర్ పద్మ స్టీఫెన్, రెవ.పాస్టర్ జంగారెడ్డి, జియోన్ ఎంబీ చర్చ్ చైర్మన్ జీజే జ్ఞాన ప్రకాష్, వైస్ చైర్మన్‌లు కె.ఐజాక్, బిల్లి గ్రాహమ్, సెక్రటరీ జోసెఫ్, ట్రెజరర్ ఎజ్కల్, అసిస్టెంట్ ట్రెజరర్ రాజేష్, పుల్ల శ్రావణ్, ఏజీ లాజరస్, రంగన్న, భాస్కర్, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్‌మాసంలో ఉపవాస దీక్షలు చేపడితే మంచి పుణ్యం
### -డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి


పూడూరులో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి,పలువురు ముస్లీం సోదరులు

**పూడూరు, ఎప్రిల్ 8, ప్రభాతవార్త :**
ముస్లీంసోదరులకు రంజాన్‌మాసం పవిత్రమైంది,ఈ మాసంలో ఉపవాస దీక్షలు చేపడితే మంచి పుణ్యం లభిస్తుదని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు.రంజాన్ మాసం సందర్భంగా శనివారం పూడూరు మండల కేంద్రంలో ముస్లీం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు హాజరై ఉపవాస దీక్షలను విరమింపజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వ మతాలకు దేవుడు ఒక్కడే,ఆయన స్మరణకోసం ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఉపవాస దీక్షలు చేపట్టిన ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు.అంతకు ముందు గతరెండు రోజుల కింద మన్నెగూడకు చెందిన ప్రహ్లాద్ అనే యువకుడు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న డిసిసిబి చైర్మన్ మృతిడి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చి,రూ.5000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పూడూరు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ సభకు తరలిన బిజెపి శ్రేణులు


మోదిసభకు తరలివెల్తున్న చౌదరిగూడ బీజెపి నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, ఏప్రిల్ 8,(ప్రభాతవార్త):**
సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంబోత్సవానికి ప్రధాన మంత్రి నరేంద్రమోది రానున్న సందర్భంగ మండల బీజెపి నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. జిల్లెడు చౌదరిగూడ మండల అధ్యక్షుడు బోయ కురుమయ్య ఆధ్వర్యంలో వివిద గ్రామాల నుంచి బూత్ కమిటీ సభ్యులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, సినియర్ నాయకులు తరలి వెల్లారు. ఈ సందర్బంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు భూపా ల్‌చారి సభకు వెల్తున్న ర్యాలీని జెండా ఊపి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో చౌదరిగూడ ఉప సర్పంచ్ అనిల్‌కుమార్, బీజెపి నాయకులు హరీష్, గద్దమీది రాజు, నరేందర్, ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్యలో యువకులు ఉన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శిగా క్రాంతిగౌడ్
### -ఘట్‌కేసర్ మండల అధ్యక్షులుగా వినోద్‌కుమార్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 8, ప్రభాతవార్త:**
మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శిగా బండ్లగూడెం క్రాంతిగౌడ్, ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా కేశపావుల వినోద్ కుమార్‌లు నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి వారి నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు-మేడ్చల్ నియోజకవర్గ సమన్వయకర్త తోటకూర వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా శనివారం వారు నియామకపత్రాలను అందుకున్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడకు చెందిన క్రాంతి, వినోద్‌కుమార్‌లు యూత్ కాంగ్రెస్ విభాగంలో చురుకుగా పని చేస్తుండటంతో జిల్లా కార్యదర్శిగా, మండల అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని వజ్రేశ్‌యాదవ్ పేర్కొన్నారు. ఈసందర్భంగా క్రాంతి, వినోద్‌కుమార్‌లను శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ లీగల్‌సెల్ సంయుక్త కార్యదర్శిపాలడుగు అమరేందర్‌రెడ్డి, బోడుప్పల్ కార్పొరేటర్ టి.అజయ్‌యాదవ్, ఎంపిటిసి పులకంటి భాస్కర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కర్రె రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లె బాబురావుగౌడ్, చౌదరిగూడ గ్రామ అధ్యక్షులు కట్ట అంజనేయులుగౌడ్, వార్డుసభ్యులు రడమల్ల బోజిరెడ్డి, మంచాల సుధాకర్, మాజీ గ్రామ అధ్యక్షులు బండ్లగూడెం అనిల్‌కుమార్‌గౌడ్, నాయకులు పులకంటి రాజశేఖర్‌రెడ్డి, బొమ్మగోని శ్రీనివాస్‌గౌడ్, ఏనూతల నాగేశ్, సున్నాల భాస్కర్, జ్ఞానేశ్వర్, వంశీ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్ చేతుల మీదుగా నియామకపత్రాలు అందుకుంటున్న క్రాంతి, వినోద్‌కుమార్

